విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఎమ్మెల్సీ ఎన్నికలు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా నిర్వహించాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన మాన్యువల్ ను క్షుణ్ణంగా చదివి అర్థంచేసుకొని ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఎన్నికల విధులను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కెవిఎన్.చక్రధర్ బాబు పేర్కొన్నారు. జిల్లాలో ఈ నెల 13వ తేదీన పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గురువారం ఉదయం నెల్లూరు నగరంలోని విఆర్ పీజీ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని మరియు ఆత్మకూరు, కావలి, కందుకూరు డివిజన్లకు సంబంధించిన పిఓలకు, ఏపీఓలకు నిర్వహిస్తున్న రెండవ విడత శిక్షణా తరగతులను, కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి చక్రధర్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం వారు ఎన్నికల నియమావళి పై రూపొందించిన మాన్యువల్ ను క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకొని పూర్తి అవగాహనను ఏర్పరచు కోవాలన్నారు. పిఓలు, ఎపిఓలు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పోలింగ్ సమర్థ వంతంగా నిర్వహించాలన్నారు. ఈ నెల13 తేదీన పోలింగ్ ఉదయం 8 నుండి సాయంత్రం 4 వరకు ఉంటుందని, పోలింగ్ కు సంబంధించిన పోలింగ్ మెటీరియల్ మొదలుకొని బ్యాలెట్ బాక్సులు సీల్ చేసే వరకు జాగ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు. పిఓ లు,ఎపిఓ లు ఎన్నికల నిర్వహణలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పోలింగ్ నిర్వహణ పై అవగాహన కోసం ఈ శిక్షణా తరగతులను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ ప్రక్రియ ఉదయం ఎనిమిది గంటలకు మొదలు అయినప్పటి నుండి సాయంకాలం బ్యాలెట్ బాక్సులు సీల్ అయ్యే వరకు నిరంతరంగా వెబ్ కాస్టింగ్ ప్రక్రియ చేస్తామన్నారు. పోలింగ్ ప్రక్రియ అనంతరం రిసెప్షన్ సెంటర్ కు బ్యాలెట్ బాక్స్ లను చేర్చాలన్నారు అదే విధంగా పిఓ డైరీ ఇతర ప్రొఫార్మాలను అందజే యాలన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో పోలింగ్ కు సంబంధించి అన్ని విషయాలను క్షుణ్ణంగా అడిగి తెలుసు కొని ఎన్నికల విధులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్థ వంతంగా నిర్వ హిం చేందుకు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, కావలి ఆత్మకూరు, ఆర్డీఓ లు శీనా నాయక్, కరుణకుమారి, నుడా వీసీ, నుడా విసి బాపిరెడ్డి, డీఆర్డీఏ, డ్వామా పిడి లు సాంబశివారెడ్డి, వెంకట్రావు, ఎన్నికల విధులకు హాజరయ్యే పిఓలు, ఏపీ వో లు పాల్గొన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర - కావలి : పట్టణం లోని ఇందిరానగర్, తదితర ప్రాంతాలలో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని డివైఎఫ్ఐ, సిఐటియు ఆధ్వర్యంలో గురువారం ఏమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెద్దల సభలో నిరుద్యోగులు, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్, ఉపాధ్యాయ, కార్మిక వర్గ, ప్రైవేట్ విద్యాసంస్థల లెక్చరర్ల, ఉపాధ్యాయుల తరపున ప్రశ్నించే అభ్యర్థి పిడిఎఫ్ తరపున పట్టభద్రుల నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నమీగడ వెంకటేశ్వర రెడ్డికి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న పొక్కిరెడ్డి బాబు రెడ్డి కి కూడా మీ మొదటి ప్రధాని ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, బోగిశెట్టి కిష్టయ్య, జి మధుసూదన్ రావు, ఎస్.కె అమీర్ భాష, సిఐటియు నాయకులు వై కృష్ణమోహన్, రమేష్, డివైఎఫ్ఐ నాయకులు పసుపులేటి పెంచలనరసింహం, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

గర్భవతులు రక్తహీనతను అధిగమించాలి

విశాలాంధ్ర - కావలి : సమాజంలో గర్భవతులు సమతు ల్యమైన ఆహారం తీసుకొని రక్తహీనతను అధిగమించాలని అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి మేఘనాద్ చౌదరి పేర్కొన్నారు. గురువారం డాక్టర్ రామ్ సెంటర్ సహకారంతో గర్భవతులకు సమతుల్యమైన ఆహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక పాత వూరు రాజీవ్ అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ మేఘనాద్ చౌదరి మాట్లాడుతూ ప్రధానమంత్రి మాతృత్వ సంరక్షణ యోజన పథకం పై గర్భవతులు ప్రతి నెల రాజీవ్ నగర్ పిహెచ్ లో వైద్య పరీక్షలు చేయించుకొని, వైద్య సహాయం పొందాలని కోరారు. ముఖ్యఅతిథి స్వచ్ఛంద సేవా సంస్థల గౌరవ సలహాదారు ఎం మాలకొండా రెడ్డి మాట్లాడుతూ లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి, భ్రూణ హత్యలను నివారించి ఆడ మగ శిశువుల మధ్య వివక్షత లేకుండా తల్లిదండ్రులు పెంచాలని కోరారు. డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో గర్భవతులకు టానిక్ లు, విటమిన్లు, క్యాల్షియం మాత్రలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ సీఈవో సునీత, ఎఎన్ఎం లు, ఆశా వర్కర్లు, గర్భవతులు పాల్గొన్నారు.

చినరమణారెడ్డి విజయానికి కృషి చేయండి

విశాలాంధ్ర - కావలి : టిడిపి అభ్యర్థి విజయానికి కృషి చేయండని కావలి నియోజకవర్గ ఆపార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో సుబ్బానాయుడు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి లక్కు చినరమణారెడ్డి టిడిపి శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుకు చేయవలసిన పనులపై చర్చించారు.

ప్రభుత్వ ఆస్పత్రి హెచ్ఓడికి సిపిఐ నాయకుల సన్మానం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా గవర్నమెంట్ హాస్పిటల్ హెచ్ ఓ డి కళారాణి గనిని సిపిఐ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్, సయ్యద్ సిరాజ్ మాట్లాడుతూ మనదేశంలో చాలాచోట్ల ఉన్మాదులు మహిళల పైన అతికిరాతంగా దాడులు చేస్తున్నారని, స్త్రీలకు రక్షణ లేదని, ప్రస్తుత సమాజంలో స్త్రీకి రక్షణ కావాలన్నారు. మహాత్మా గాంధీ చెప్పిన మాట ఏ రోజైతే మహిళా ఒంటరిగా అర్ధరాత్రి ధైర్యంగా వెళుతుందో ఆ రోజే మన దేశానికి నిజమైన స్వాతంత్రం అన్నారు. కానీ ఇవాళ పట్టపగలే మహిళలకు రక్షణ లేదు మహిళలని గౌరవించాలి మహిళలకు అండగా అందరూ ఉండాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వాలు మహిళలకు ఉన్మాదుల నుండి రక్షణ కల్పించే కొత్త చట్టాలను తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు షాన్ వాజ్, సుభాన్, వెంకటేశ్వర్లు, సతీష్, రసూల్ పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఈ నెల 15 నుండి ఏప్రిల్ 4 వరకు జరుగబోవు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణ కు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తిచేసినట్టు జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి కుర్మనాథ్ తెలిపారు. గురువారం సాయంత్రం జేసి చాంబర్ లో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సన్నాహాక సమావేశం నిర్వహించారు. తొలుత ఇంటర్మీడియట్ పరీక్ష ఏర్పాట్ల పై ఇప్పటివరకు తీసుకున్న చర్యలను ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ తనిఖీ అధికారి టి. వర ప్రసాద్ రావు వివరించారు.అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జనరల్, ఒకేషనల్ కలిపి మొత్తం 52903 మంది విద్యారులు పరీక్షలకు హాజరు అవుతున్నారన్నారు. ఇందుకోసం జిల్లాలో 95 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అదేవిధంగా 4 ఫ్లయింగ్ స్కాడ్ లను, 5 సిటింగ్ స్కాడ్ లను ఏర్పాటు చేసామన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలోని అన్ని రూములలో సి సి కెమెరాలు ఏర్పాటు చేసామన్నారు. కంట్రోల్ రూమ్ నుండి పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించడం జరుగు తుందన్నారు. ప్రతి పరీ క్ష కేంద్రం వద్ద సరిపోవు పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారు లకు సూచించారు. ప్రస్తుతం జ్వరాలు ఎక్కువగా ఉన్న దృష్ట్యా ప్రతి పరీక్ష కేంద్రం లో తప్పనిసరిగా ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసిందిగా వైద్య శాఖాధికారులకు సూచించారు. పరీక్షలు జరుగు ప్రదేశాల్లో నిరంతర విద్యుత్ సరఫరా కు చర్యలు తీసుకోవలసిందిగా విద్యుత్ శాఖాధి కారులకు సూచించారు. అవసరమైన రూట్లలో ప్రత్యేకంగా ఆర్టీసి బస్ సర్వీసులు ఏర్పాటు చేయవలసిందిగా ఆర్టీసి అధికారులకు సూచిం చారు. ఈ సమావేశంలో డి ఎస్ పి గాంధీ, నెల్లూరు నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ చెన్నుడు, ఆర్ టి సి డిపో మేనేజర్ శివకేష్, ప్రిన్సిపాల్స్ వేణుగోపాల్, దీనదయాళ్, వెంకటేశ్వర్లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించిన డిఎస్‌పీ

విశాలాంధ్ర-లింగసముద్రం : ఈనెల 13న జరగ నున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో లింగ సముద్రంలో ఎన్నికల సంఘ అధికారులు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కందుకూరు డిఎస్పి కండే శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ఎస్సై ఆవుల వెంకటేశ్వర్లు తో మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనల మేరకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలింగ్ కేంద్రాలకు వంద మీటర్ల పరిధిలో ఏ రాజకీయ పార్టీ ప్రతినిధులను గుమ్మికూడి ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పోలింగ్ ప్రశాంత వాతా వరణంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల నిబంధనలు మేరకే విధులు నిర్వహించాలని ఎలాంటి ఒత్తిళ్లకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పెనుశిల లక్ష్మీనరసింహస్వామి సేవలో డీఐజీ త్రివిక్రమ్ వర్మ

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మం డ లం ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో వెలసి పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామిని, ఆదిలక్ష్మి అమ్మ వారిని, క్షేత్ర పాలకుడైన అం జనే యస్వామి నిగురువారం గుంటూ రు రేంజ్ డీఐజీ త్రివిక్రమ్ వర్మ సతీ సమేతంగా,జిల్లా ఎస్పీ విజయ రావుతో కలిసి స్వామి వారిని దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించా రు. దేవస్థానంకు విచ్చేయగా వారికీ ఆలయ పాలకవర్గ చైర్మన్ చెన్ను తిరు పాల్ రెడ్డి, ఆల య అసిస్టెంట్ కమిషనర్ కార్యనిర్వహణాధికారి జనార్ధన్ రెడ్డి, ప్రధాన అర్చకులు పెంచలపెంచలయ్య స్వామి,సీతారామయ్య స్వామి,వేదపండితులు మరి యు ఆలయ సిబ్బంది వారిని ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికి శ్రీ వారికి ప్రత్యేక పూజలు జరిపించి ఆశీ ర్వచనం చేయిం చి స్వామివారి చిత్రపటంను దేవస్థానం ప్రసా దములు అందించారు. వీరితో పాటు ఏఎస్ పి హిమావతి, ఆత్మకూరు డిఎస్ పి కోటిరెడ్డి, రాపూరు సిఐ కోటీశ్వరావు, ఎస్ఐ క్రాంతికుమార్, ఏఎస్ఐ వేంక టేశ్వర రావు, దేవస్థాన అది కారులు సిబ్బంది పాలవల్లిలక్ష్మీ నారాయణ, ఏఈ వినోద్ కుమా ర్,సారధి, కళ్యాణ్, ఏడుకోండలు ప్రసాద్ పాల్గొన్నారు.

వైసిపి ఆగడాలకు విద్యావంతులు తగిన బుద్ధి చెబుతారు: టిడిపి

విశాలాంధ్ర - కావలి : వైసిపి ఆగడాలు తగ్ఎగించేందుకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులు తగు బుద్ధి చెబుతారని కావలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. గురువారం ఆ పార్టీ కార్యాలయంలో సుబ్బానాయుడు ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలంటే తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో దొంగ ఓట్లను వేసే వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అలాంటి ఆలోచన ఎవరికైనా ఉంటే మానుకోవాలని లేనిపక్షంలో తగిన శాస్తి ఎదుర్కొంటారన్నారు. నిరుద్యోగులు వైసిపి ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకతో ఉన్నారని తెలుసుకుని వారిని ప్రలోభాలకి గురి చేస్తే సహించమని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, కావలి పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి తటవర్తి వాసు, పట్టణ పార్టీ సీనియర్ నాయకులు కావేటి చిన్నకోటయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్న ఎమ్మెల్యే

- ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు ఆరోపణ

విశాలాంధ్ర - కావలి : స్వయంగా స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తున్నారని ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు ఆరోపించారు. కావలి నియోజక వర్గంలో జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంగణ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం ఆర్డీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ జనార్దన్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వేదిక కన్వీనర్ కరవది భాస్కర్, సభ్యులు జ్యోతి బాబురావు, పసుపులేటి పెంచలయ్య, చింతాల వెంకట్రావు, పొబ్బ సాయి, ఎల్. లక్ష్మి రెడ్డి లు మాట్లాడుతూ మార్చి 8వ తేదిన ఎమ్మెల్యే నివాసంలో ఉపాధ్యాయ, ఆధ్యాపక, గ్రాడ్యుయేట్ ఓటర్లను పిలిపించి బెదిరింపులకు, ప్రలోభాలకు పాల్పడ్డారని అన్నారు. వార్డు వాలంటీర్ల ద్వారా, సచివాలయ సిబ్బంది ద్వారా కొంతమంది ని స్వయంగా ఎమ్మెల్యే ఫోన్ చేసి కొంతమంది ని పిలిపించారని అన్నారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఖచ్చితంగా ఎమ్మెల్యే ఇంటికి పోవాలని ఆదేశాలు ఇచ్చారని అన్నారు. ఏవరైనా తమకు నచ్చిన వ్యక్తికి ఎన్నికల ప్రచారం చేసుకోవచ్చు, కానీ ఓటర్లనే ఒక ప్రజాప్రతి నిధి ఇంటికి పిలిపించుకుని ప్రలోభాలకు గురి చేయటం, బెదిరింపులకు పాల్పడటం, అందుకు వలంటీర్లు, సచివాలయ సిబ్బందిని వినియోగించటం చట్టాలను, ప్రజాస్వా మ్యాన్ని ఖూనీ చేయడమేనని, తద్వారా కావలి ఎమ్మెల్యే అధికార దుర్వి నియోగానికి పాల్పడ్డారని, ఎన్నికల నియమావళిని కూడా ఉల్లంఘించారన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడతానని చేసిన ప్రమాణాన్ని స్వయంగా ఒక ప్రజాప్రతినిధే తుంగలో తోక్కడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని, చట్టాన్ని అగౌరపరచడమేనని, ఈ సంఘటనపై చర్యలు తీసుకోవాలని కోరారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు అధికార పార్టీకి ఎన్నికల ప్రచారం చేస్తున్నారని, వారి సోషల్ మీడియా గ్రూపులలో అధికారి పార్టీని గెలిపించడని ప్రచారం చేస్తున్నా రన్నారు. ఒక వైపు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం వారిని ఎన్నికల విధులలోనే వినియోగించవద్దని అంటుంటే, అధికార పార్టీ మాత్రం వారిని నేరుగా ప్రచార కార్యకర్తలుగా మార్చి వేస్తున్న దని, ఇది న్యాయస్థాన తీర్పును ఉల్లంఘించడమేనని, ఎన్నికల నిబంధనలను మీరడమేనని, అంతేకాక ఎన్నికల కోడ్ ను క్షణక్షణం ఉల్లంఘిస్తు న్నారన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, వాహనాల్లో ముఖ్య మంత్రుల, ఎం.ఎల్.ఏల ఫోటోలు ఉంటున్నాయ న్నారు. నియోజక వర్గంలో అధికార పార్టీ ఎన్నికల కోడ్ ను కాదని కార్యక్రమాలు జరుగుతున్నాయని, విచ్చల విడిగా ఫ్లెక్స్ లు కడుతున్నారన్నారు. ప్రతిపక్షానికి, ఎప్పుడో చనిపోయిన నేతల విగ్రహాలకు మాత్రమే ఎన్నికల కోడ్ అమలు ఉంది కానీ అధికార పార్టీకి ఎన్నికల కోడ్ లేదని, ఉల్లంఘనకు చర్యలూ లేవన్నారు. దొంగ ఓట్లు చేర్పించిన వారిపై విచారణ జరిపించాలని కోరారు. దొంగ ఓట్లు వేసిన వారి పై కూడా విచారణ జరిపిస్తామని, అంటి వారు ఓట్లకు రాకుండా ఉండాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు ఎన్నికల కోడ్ ను అమలు చేసి చట్టాల పైన, ప్రజాస్వామ్యం పైన ప్రజలకు నమ్మకం సడలకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో దేవకుమార్, నాగార్జున, హఫీజ్, బి. వేణు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర -మనుబోలు:శ్యామ్ ప్రసాద్ అన్నన్ని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని గురువారంమనుబోలు గ్రామపంచాయతీ లో తూర్పు వీధిలో ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రచారం చేసిన వైసీపీ నాయకులు వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదేశాలతో 13 తారీఖున జరగబోవు ప్రకాశం - నెల్లూరు- చిత్తూరు పట్టుబద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ కి ప్రచారం ప్రారంభించిన మనుబోలు గ్రామ పంచాయతీ వైసీపీ నాయకులు, సచివాలయం కన్వీనర్లు. పట్టుభద్రుల ఓటర్లను కలసి వైసీపీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ మనుబోలు ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి ,మండల కన్వీనర్ హర గోపాల్ రెడ్డి, నెట్ క్యాప్ డైరెక్టర్ దాసరి భాస్కర్ గౌడ్, ముంగర రవీందర్ రెడ్డి, కోటేశ్వర్ గౌడ్, దుగ్గన వేణు, చల్లా నవకోటి సర్వేపల్లి నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ గుంజి రమేష్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీకాంత్‌ను గెలిపించాలని ప్రచారం

విశాలాంధ్ర-లింగసముద్రం: కందుకూరు నియో జక వర్గ టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావులి ఆదేశాలతో, లింగసముద్రం మండల కేంద్రంలో టిడిపి నేతలు గురువారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈనెల 13వ తేదీన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయని, ఎన్నికల్లో పోటీ చేస్తున్న కందుకూరు నియోజకవర్గానికి చెందిన కంచర్ల శ్రీకాంత్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేముల గోపాల రావు, క్లస్టర్ ఇంచార్జి బొల్లినేని నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు గాలంకి ప్రసాద్, మండల తెలుగు యువత అధ్యక్షుడు అడపా రంగ య్య, పార్టీ నాయకులు భట్టంశెట్టి రమణయ్య, అర్ధాకుల చిన సత్యం, సాదు శ్రీనివాసులు, కిలారి రమణయ్య, గొల్లపల్లి వెంకటేశ్వర్లు, పొలి మేర నాగిరెడ్డి, పల్లపోతు వెంగళరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పరిశీలన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులకు సంబంధించిన పోస్టల్ ప్రక్రియను టీడీపీ నేతలు పరిశీలించారు. నెల్లూరు నగరంలోని విఆర్ పీజి కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. ఎన్నికల విధు లు నిర్వహించే ఉద్యోగులకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ను నిర్వహిస్తున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఏర్పాట్లు, సీల్ విధానానికి సంబంధించిన ప్రక్రియను నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇంఛార్జి అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మంత్రి పిల్లి మాణిక్య రావు, టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్, నెల్లూరు నగర నియోజకవర్గ ఇంఛార్జి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, గంటుపల్లి నాగేశ్వరరావు, తాళ్ళపాక అనురాధ, సురేంద్ర బాబు, రాజా నాయుడు, సాబీర్ ఖాన్, గంగాధర్ తదితరులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పలువురు ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

దిశా భద్రతా వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా నగరంలోని అంబేద్కర్ భవన్లో దిశా భద్రతా వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుక లు జరిగాయి. ఈ సందర్భంగా సీనియర్ మహిళ జర్నలిస్టు రసంశెట్టి లహరి ప్రియను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు గజ్జల లక్ష్మి మహిళా దినోత్సవ పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు గజ్జల లక్ష్మి పాల్గొన్నారు. మహిళ అనేక పాత్రలు పోషిస్తూ కుటుంబ బరువు బాధ్యతలను మోస్తోం దన్నారు. కుటుంబ గౌరవాలను కాపాడుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు ఎందు లోనూ తీసిపోరనే కోణంలో అన్ని రంగాలలో ప్రాధాన్యత వహిస్తూ మహిళలు శరవేగంగా ముందుకు వెళ్తున్నారన్నారు. ముఖ్యంగా మహిళా జర్నలిస్టులు తన కుటుంబం బాధ్యతతో పాటు సమాజంలో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వ్యవహరించడం కత్తి మీద సాము లాంటిదన్నారు. ఇటువంటి జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతున్న మహిళా జర్నలిస్టులను మహిళ దినోత్సవం పురస్కా రాలతో సత్కరించడం సంతోషకర విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో దిశా భద్రత ఫౌండేషన్ కార్యదర్శి రోజా రాణి, న్యాయవాది కె రమాదేవి, ఎం విమలమ్మ, డాక్టర్ వసుంధర , సులోచనమ్మ పాల్గొన్నారు.

ఆచార్య కొలకలూరి ఇనాక్ చే వర్ణలిపి పరిచయం

విశాలాంధ్ర- నెల్లూరు: పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ దర్గా మిట్ట లోని స్థానిక అవెన్యూ పాఠశాల లో స్వాతంత్ర్య సమర యోధులు, సాహితీవేత్త , పూర్వ ముఖ్యమంత్రి , గవర్నర్ బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బెజవాడ గోపాల్ రెడ్డి గురువారం వర్ధంతి సభ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పూర్వ అధ్యక్షులు వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య కొలకలూరి ఇనాక్ ముఖ్య అతిథిగా హాజరై గోపాలరెడ్డి గురించి పలు ఆసక్తిగల విషయాలు పిల్లలకు వివరించారు.పురుషులందు పుణ్య పురుషులు గోపాలరెడ్డిలా అరుదుగా వుంటారన్నారు. అనంతరం అంతర్జాతీయ కవి డాక్టర్ పెరుగు రామకృష్ణ తాజా వచన కవితా సంపుటి సభకు పరిచయం చేసి దేశ విదేశాలు తిరిగిన తెలుగు కవిగా డా పెరుగు ప్రసిద్దులని కొనియాడారు. మంచి కవి పుస్తకాన్ని పరిచయం చేయడం ఎంతో సంతోషం కలిగిస్తోందన్నారు. దర్గామిట్ట కతలు రాసిన మహమ్మద్ ఖదీర్ బాబు , వర్ణలిపి రాసిన పెరుగువంటి నెల్లూరీయులైన రచయితల పుస్తకాలు విద్యార్థులు చదవాలనిఆచార్య ఇనాక్ సూచించారు. ఈ కార్యక్రమంలో జి యస్టీ సహాయమీషనర్ ఉషాకిరణ్ , పాఠశాల కరస్పాండెంట్ కృష్ణ చైతన్య,అకడమిక్ డీన్ కళా కృష్ణస్వామి, పినాకిని యూత్వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షు లు మురళీమోహన్ రాజు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర -వలేటి వారి పాలెం: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్ని కల్లో వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆదేశాలతో బుధవారం వలేటివారిపాలెం మండలంలో బడేవారిపాలెం, నూకవరం, అత్తంటివారిపాలెం పంచాయతీ లో జడ్పిటీసీ ఇంటూరి భారతి, ఎంపీపీ పొనుగోటి, నూకవరం వైసీపీ సీనియర్ నాయకులు దాచర్ల రాఘవ, అత్తంటివారిపాలెం సర్పంచ్ కొల్లూరి లక్ష్మమ్మ, కాకుటూరు సర్పంచ్ నత్తా వరమ్మ ఆధ్వర్యంలో జేసీఎస్ మండల కన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు, వైసిపి మండల మీడియా అధికార ప్రతినిధి పరిటాల వీరా స్వామి, వైసీపీ సీనియర్ నాయకులు ఇంటూరి హరిబాబు, వైసీపీ శ్రేణులు ప్రతి ఓటర్ ఇంటికి వెళ్లి ఆప్యాయతతో వారిని పలకరించి వారితో మాట్లా డుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి,నలమోతు చంద్రమౌళి, కుంబాల క్రాంతి ,అనుమోలు వెంకటస్వామి,అనుమోలు లక్ష్మీనరసింహం,మద్దాలి రామారావు, కొల్లూరి శ్రీనివాసులు,కొల్లూరి గోవిందు, మాజీ సర్పంచ్ బొమ్మల మాల కొండయ్య,కొల్లూరి నర్సయ్య, తోకల నరసింగ రావు, నాగభూషణం,డీలర్లు నత్తా బాబూరావు, నత్తా రజిని, సాదం కొండయ్య, సాదం సురేష్, చల్లా కొండయ్య చల్లా మహేష్, సురేష్, సంగా నరసింగరావు, సంగా ప్రసాదు పాల్గొన్నారు.

వైసీపీ పట్టభద్రుల ఎంఎల్సి గెలుపు కోసం ప్రచారం

విశాలాంధ్ర-రాపూరు:తూర్పు రా య లసీమ పట్ట భద్రుల ఎంఎల్సిగా వైసిపి అభ్యర్థి పెర్నెటి శ్యాంప్రసాద్ రెడ్డి కి ఓట్లు వేసి గెలిపించాలని ఆంధ్ర రాష్ట్ర కమ్యూనిటీ స్కిల్ డెవల ప్మెంట్ చైర్మన్, తిరుప తి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ ఇంచార్జ్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి , ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మెరిగ మురళీధర్ వారి ఆదేశాల మేరకు రాపూరు సచివాలయం కన్వీనర్లు మాదమల పిచ్చిరెడ్డి, దమ్మాయి రమణయ్య ఆధ్వర్యంలో రాపూరు మండలంలోని రాపూరుటౌన్ లో తూర్పు రాయలసీమ పట్టభద్రులు వైసీపీ అభ్యర్థి పేర్నేటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి కి ఓట్లు వేయాలనే అభ్యర్థనతో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో రాపూరు మండల వైసీపీ నాయకు లు కేత సుబ్బారెడ్డి, రేవూరి వరబాబు, ఎల్లయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అనిల్ తో ఎమ్మెల్సీ మేరిగ మురళి భేటీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరం లోని విజయ్ మహల్ గేటు రాజన్న భవన్ లో ఎమ్మెల్యే డాక్టర్ పి. అనిల్ కుమా ర్ యాదవ్ ను ఎమ్మెల్సీ మేరిగ మురళి గురువారం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్సీ ఎన్నికల తో పాటు పలు రాజకీయ అంశాలపై వారు పిచ్చాపాటీగా చర్చించారు. ఈ సమావేశం లో అప్కాప్ చైర్మన్ కొండూరు అనిల్ బాబు వైసీపీ సీనియర్ నాయకులు లీలా మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

వైసీపీ ఎంఎల్సి ల గెలుపు కోసం ముమ్మర ప్రచారం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలో వైసిపి నాయకులు పట్టభద్రుల, ఉపాధ్యాయుల, ఎంఎల్సి ల గెలుపు కోసం రాపూరు మండల స్థానికులు, వైసిపి మండల ప్రముఖులు జిల్లా నాయకులు పాపకన్ను దయాకర్ రెడ్డి, ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన ఆలయ పాలక మండలి మాజీ చైర్మన్, రాపూరు మండల వ్యవసాయ సలహ మండలి చెర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో మండ లంలోని గ్రామాల లోని పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఇంటింటి కి తిరిగి కరపత్రాలు పంచుతూ ఓట్లు అభ్యర్థిస్తు, ప్రచారం చేశారు. ప్రచారంలో రాపూరు మండల వైసిపి మాజీ కన్వీనర్ కలపాటి మ ధుసూదన్ రెడ్డి, జెసిఎస్ ఇంచార్జీ నారాయణ రెడ్డి, కేతు సుబ్బారెడ్డి, మట్టెం మునేంద్ర యాదవ్, పింగాణీ విశ్వనాథరెడ్డి, వైసీపీ నాయకులు గడ్డం వెంకట రమణరెడ్డి, బండి శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

బెగోరె అవార్డు అందుకున్న కొలకలూరి ఇనాక్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: స్వచ్ఛమైన రాజకీయాలు, ఇష్టమైన సాహిత్యం ఆస్వాదించిన బెజవాడ గోపాలరెడ్డి నేటి తరానికి ఆదర్శప్రాయుడని పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నెల్లూరు దర్గామిట్ట లోని అవెన్యూస్ సీనియర్ సెకండరీ స్కూలులో బెజవాడ గోపాలరెడ్డి వర్ధంతిని నిర్వహించారు. గోపాల రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధులు, సాహితీ వేత్త, మాజీ గవర్నర్, మాజీ ముఖ్యమంత్రి బెజవాడ గోపాలరెడ్డి విద్యార్థి దశలోనే గాంధీ ప్రభావంతో జాతీయ పాఠశాలలో చేరారు.అటు రాజకీయ నాయకుడిగా, ఇటు సాహితీవేత్తగా ప్రజల మన్ననలు పొందా రని వివరించారు. కస్టమ్స్, సెంట్రల్ జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ సి.హెచ్.ఉషా కిరణ్ మాట్లాడుతూ సాహిత్యంపై మక్కువ కలిగిన బెజవాడ గోపాలరెడ్డి తెలుగు భాషా సమితికి 38 సంవత్స రాలు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమికి 5 సంవత్సరాలు, జ్ఞానపీఠ అవార్డుల కమిటీకి 8 సంవత్సరాలు అధ్యక్షునిగా వ్యవ హరించారని తెలిపారు. కొలకలూరి ఇనాక్ కు బెజవాడ గోపాల్ రెడ్డి స్మారక పురస్కారం అందజేశారు. ఈకార్యక్రమంలో స్కూలు కరెస్పాండెంట్ పి.కృష్ణ చైతన్య, డీన్ కళాకృష్ణ స్వామి, ప్రిన్సిపాల్ ఎమ్. సుబ్బరాయుడు, టి.వెంకటేశ్వర్లు, అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీ మోహన్ రాజు, కవులు పెరుగు రామకృష్ణ, దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

వైసిపి అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం

విశాలాంధ్ర - ఉలవపాడు : కందు కూ రు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆదేశాలతో చాగోళ్ళు సర్పంచ్ లేళ్ళపల్లి లతా చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఉలవపాడు మండలం చాగొల్లు గ్రామంలో పట్టభద్రుల, ఉపాధ్యాయు ఓటర్లు ను కలిసి శ్యామ్ ప్రసాద్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి లేళ్లపల్లి లతా చంద్రశేఖర్, ఉలవపాడు మండల జేసీఎస్ కన్వీనర్ వెలిచెర్ల ధనకోటి , వైస్ ఎంపీపీ దాసరి రమణయ్య , సచివాలయ కన్వీనర్లు అమ్మనబ్రోలు శ్రీమన్నారాయణ , దాసరి రాము, చిరుతోటి నారాయణ , మండల వైసిపి నాయ కులు కడియాల సుబ్బారావు , లేళ్లపల్లి చంద్రశేఖర్, నన్నం పోతు రాజు , వీర రాఘవరెడ్డి పాల్గొన్నారు.

మాన్ పవర్ గా పరిగణించాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు: నేలటూరు ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులో పని చేస్తున్న కార్మికులను మాన్ పవర్ కింద గుర్తించి జీతాలు ఇవ్వాలని జెన్కో కార్మిక జేఏసీ నాయకులు జెన్కో ఎండి శ్రీధర్ కు వినతిపత్రం అందజేశారు. ఏపీ జెన్కోలో మూడవ యూనిట్ను మూడు నెలల కిందట రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన సంగతి బిజెపి. అయితే అప్పటినుండి నేటి వరకు ట్రైల్ రన్ కింద ప్రాజెక్టును అధికారులు రన్ చేశారు. పూర్తిస్థాయిలో 800 మెగావాట్లు మూడవ యూనిట్ పనిచేసే స్థాయికి రావడంతో గురువారం ఎండి సి ఓ డి చేశారు. దీంతో నేటి నుండి ఈ ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం కలిగి విద్యుత్ ఉత్పత్తి చేస్తుందని ఆయన తెలిపారు. అయితే జెన్కో కార్మిక జేఏసీ నాయకులు కలిసి ఇప్పటివరకు ఉన్న ఏ హెచ్ పి, సిహెచ్ పి, పీస్ రేట్, విధానాన్ని తొలగించి కార్మికులను మ్యాన్ పవర్ గా గుర్తించి జీతాలు చెల్లించాలని ఆయనకు వినతి పత్రం అందజేశారు. అని జేఏసీ నాయకులు తెలిపారు. అందుకు ఎండి రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగు తుందని ఆయన తెలిపారని జెఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఆదిశేషయ్య, నక్క మోహన్ రావు, భాస్కర్, రవి పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధుల పట్ల అశ్రద్ధ వద్దు..ముందు జాగ్రత్త అవసరం

- మెడికవర్ హాస్పిటల్స్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: షుగర్ ,బీపీ, ఒబేసిటీ కలిగిన వారు ,ఎక్కువగా పెయిన్ కిల్లర్లు వాడేవారు కిడ్నీ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలని, వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని మెడికవర్ హాస్పిటల్యూరాలజిస్టులు డాక్టర్లు హెచ్చరించారు. గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా మెడి కవర్ ఆసుపత్రిలో జరిగిన అవగాహన సదస్సులో వ్యాధి విస్తరిస్తున్న తీరు పట్ల డాక్టర్లు ఆందోళన వ్యక్తం చేశారు. 48 సంవత్సరాల వయసు దాటిన తర్వాత ప్రతి ఒక్కరు కిడ్నీ సంబంధిత క్రియేటిన్ ,యూరిన్, అల్ట్రా సౌండ్ పరీక్షలతో పాటు సీరం టెస్ట్ కూడా చేయించుకోవాలని సూచించారు. ప్రపంచం మొత్తం మీద కోవిడ్ వచ్చిన సమయంలో కానీ, యుద్ధాల వల్ల, భూకంపాల వల్ల ఎన్నో రకాల కొత్త వ్యాధులు ఉత్పత్తి జరిగి ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని డాక్టర్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్క వ్యక్తి తన జీవన విధానంలో మార్పులు చేసుకుంటూ ఆహారం అలవాటు పట్ల జాగ్రత్త వహించాలని, మనిషి దేహంలో ఎంతో విలువైన అవయవం కిడ్నీ అని దాని పట్ల నిర్లక్ష్యం మంచిది కాదని అన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్క వ్యక్తి ధూమపానానికి ,మద్యపానానికి దూరంగా ఉండాలని షుగర్ ను కంట్రోల్ చేసుకుంటూ నొప్పుల మందులు ఎక్కువగా వాడకుండా చూసుకోవడం పెందలకడనే భోజనం చేయడం ,ఊపిరితిత్తులు, కిడ్నీల పరీక్షలు చేయించుకోవాలని సూచించారు .వైద్య విధానంలో ప్రస్తుతం వస్తున్న మార్పుల వల్ల ప్రతి వ్యాధిని ముందుగా గుర్తించే అవకాశం ఉందని అందుకు సంబంధించిన పరీక్షలు అన్ని మెడికవర్ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని, అలాగే ఇక్కడ అత్యంత అనుభవం కలిగిన యూరాలజీ వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నారని, ప్రతి ఒక్కరు ముందు జాగ్రత్తగా కిడ్నీ పరీక్షలు చేయించుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ వైస్ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా కిడ్నీ వ్యాధులను తరిమికొట్టే చర్యల్లో భాగంగా నాలుగు వేల రూపాయల విలువైన ప్రత్యేక కిడ్నీ చెకప్ ప్యాకేజీని 699 రూపాయలకే అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు . మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ డాక్టర్ గణేష్ మాట్లాడుతూ తన ఆస్పత్రి ప్రవేశపెట్టిన కిడ్నీ పరీక్షల ప్రత్యేక ప్యాకేజీని నెల్లూరు జిల్లా పరిధిలోని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు .కార్యక్రమంలో నెఫ్రాలజీ విభాగం డాక్టర్ మాధవ దేశాయ్, డాక్టర్ సురేంద్ర కుమార్ యూరాలజీ విభాగం డాక్టర్ యువరాజు, డాక్టర్ గోకుల్, లు పాల్గొని కిడ్నీ వ్యాధిగ్రస్తులకు వారు తీసుకో వాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఇంకా ఈ సమావేశంలో ఓటి స్టాఫ్ అండ్ డయాలసిస్ విభాగానికి చెందిన స్టాఫ్ కు సన్మానించారు . పిఆర్ఓ చందు వర్మ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

నాబార్డ్ క్రెడిట్ ప్లాన్ విడుదల చేసిన మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఫార్ట్యూన్ మురళి పార్క్ హోటల్ లో నాబార్డ్ 2లక్షల 86 వేల కోట్ల రూపాయలతో రూపొందించిన "నాబార్డ్ క్రెడిట్ ప్లాన్" ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మార్కెటింగ్ శాఖ ప్రధాన కార్యదర్శి చిరంజీవి చౌదరి , స్కూల్ ఎడ్యుకేషన్ కమీషనర్ కాట మనేని భాస్కర్ , ఏపీఎంఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ మురళీధర్ రెడ్డి ,నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ యం.ఆర్. గోపాల్ , సహకార శాఖ కమీషనర్ ఏ.బాబు , రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ కన్వీనర్ నవనీత్ కుమార్ మేనేజర్ జయఖన్నన్ , ఏపీ సీవోబి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టరు ఆర్.శ్రీనాథ్ రెడ్డి అధికారులు, సీనియర్ బ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నాబార్డ్, ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించి 2 లక్షల 86వేల కోట్లతో క్రెడిట్ ప్లాన్ సిద్ధం చేసినందుకు ధన్యవాదాలు తెలిపా రు. ఆర్థిక సంవత్సరం 2023 - 24 కు సంబంధించి, వ్యవసాయం అనుబంధ రంగాలకు అత్యధి కంగా 1,82,000 కోట్ల రూపాయలు కేటాయించడం ఆహ్వానిం చదగిన పరిణామం అన్నారు. నాబార్డ్ 1,35,000 కోట్ల పంట రుణాల కోసం 47,307 కోట్లు వ్యవసాయ అనుబంధ రంగాలకు కేటా యిం చడం సంతోషకరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి , వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి, అన్నదాతలకు అన్ని విధాల అండగా నిలుస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో నాబార్డ్ పాత్ర కీలకం.వ్యవసాయ రంగంతో పాటు, గ్రామీణాభివృద్ధి రంగంలో నాబార్డ్ అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయం అన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరం కన్నా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో 13 శాతం అధికంగా 2లక్షల 86 వేల కోట్ల విలువైన క్రెడిట్ ప్లాన్ సిద్ధం చేసిన నాబార్డ్ అధికారులకు తన ధన్యవాదాలు తెలిపారు.

పెనుశిల లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న కలెక్టరు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం ప్రముఖ పుణ్యక్షేత్ర మైన పెంచలకోనలో వెలసిన పెనుశిల లక్ష్మీనరసింహ స్వామిని కలెక్టర్ కేవిఎస్ చక్రధర్ బాబు కుటుంబ సభ్యు లతో దర్శించుకున్నారు. జిల్లా అటవీశా ఖ అధికారి ఏ. చంద్రశేఖర్ దేవ స్థానంనకు విచ్చేయగా వారికీ ఆలయ పాలకవర్గ చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కార్యనిర్వ హణాధికారి జనార్ధన్ రెడ్డి, ప్రధాన అర్చకులు పెంచాలి పెంచలయ్య స్వామి, సీతారామయ్య స్వామి,వేద పండితులు, ఆలయ సిబ్బంది వారిని ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికి శ్రీవారికి ప్రత్యేక పూజలు జరిపిం చి ఆశీర్వచనం చేయించి దేవ స్థానం ప్రసాదములు అందించారు. అనంతరం కలెక్టర్ , జిల్లా అటవీశాఖాధికారి రాపూరు తహశీల్దార్ శు భాషిణి పెంచలకోన క్షేత్రంకు 200 ఎకరాలకు సంబంధించి మొట్టమొదట గా అడంగల్, 1బి. రెవెన్యూ రికార్డులో నమో దు చేసి సదరు పత్రాలను కలెక్టర్ స్వయంగా స్వామి పాదాలవద్ద పూజ చేయించి తదుపరి ఆలయ ధర్మకర్త మండల చైర్మన్ తిరుపాల్ రెడ్డి, సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి జనార్ధన్ రెడ్డి వారికి అందించారు. ఇప్పటి వరకు దేవస్థానంకు రికార్డు పరంగా ఎలాం టి భూమి లేనందున ఈరోజు స్వామివారికి హద్దులతోపాటు 200 ఎకరాములు సమకూర్చామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులు, ఫారెస్ట్ అధికారులు, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తల్పగిరి రంగనాథస్వామి ఉత్సవాలు జిల్లాకే తలమానికం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగర నియోజక వర్గ పరిధిలోని నాలుగుకాళ్ల మండపం వద్ద శ్రీ రంగనాథ స్వామి భక్తమండలి శ్రీ రాజరాజేశ్వరి భక్త మండలి ఆధ్వర్యంలో జరిగే సేవ కార్యక్రమాన్ని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. నెల్లూరు నగర నియోజక వర్గంలో తల్పగిరి రంగనాథస్వామి ఉత్సవాలు నెల్లూరు జిల్లాకే తలమానికమని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. గత 35 సంవత్సరాలుగా రంగనాథ స్వామి భక్తమండలి శ్రీ రాజరాజేశ్వరి భక్తమండలి, స్థానిక పెద్దల సహకారంతో 30వేల మందికి భోజనాలు అందించే కార్యక్రమానికి ఈ రోజు శ్రీకారం చుట్టారన్నారు. గత 35 ఏళ్లుగా ఈ కార్యక్రమం నిరాటంకంగా జరుగుతుందని, ఈ కార్యక్రమానికి తనను ఎంతో ప్రేమగా ఆహ్వానించడానికి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించే అవకాశం రావడం చాలా సంతోషం కలిగించిందన్నారు. ఈ అదృష్టాన్ని తనకు కలగజేసినందుకు స్థానిక పెద్దలందరికి, సంతపేట వాసులకు, మిత్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు.

గర్భిణులు అరోగ్య పరీక్షలు చేయించుకోవాలి: డాక్టర్ శ్రీనివాసులు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని గర్భవతులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయిం చుకోవాలని డాక్టర్ శ్రీనివాసులు అన్నారు. గురువారం వలేటివారిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రీనివాసులు పర్యవేక్షణలో పిఎంఎస్ఎంఏ పథకం కింద 9మంది గర్భవతులకు అరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. వారిలో హెచ్‌బి తక్కువ ఉన్న వారికి ఐరన్ సుక్రోస్ ఇవ్వడం జరిగిందని, గర్భవతులందరి స్కానింగ్ రిపోర్టు లు పరిశీలించి, రక్త పరీక్షలు చేసి తగు సూచనలు సలహాలుచేసి పౌష్టికాహారం తీసుకోవాలని పలుసూచనలు చేసి, అవస రమైన వారందరికీ ఐరన్ పోలిక్ యాసిడ్ , కాల్షియం ,బి కాంప్లెక్స్ టాబ్లెట్స్ ఇచ్చారన్నారు. అనంతరం గర్భవతులతో డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ గర్భవతులు పౌష్టికాహారం తీసుకొంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. అందువల్ల ప్రసవ సమయంలో వారు సుఖంగా ప్రసవం అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు, సిహెచ్ఓ శివరామయ్య, పిహెచ్ ఎన్ నవమని, సూపరువైజర్లు ఎఎన్ఎం లు, ఆశాలు, గర్భవతులు పాల్గొన్నారు.

గోవిందయ్య గౌడ్ కు నివాళి

విశాలాంధ్ర - నెల్లూరు సిటీ: గౌడ సేవా సమితి ట్రస్ట్, కల్లుగీత పారిశ్రామికుల సంఘం మాజీ అధ్యక్షుడు దివంగత కోసూరి గోవిందయ్య గౌడ్ చిత్రపటానికి నెల్లూరు సుజాతమ్మ కాలనీలోని ఆయన నివాసంలో ప్రముఖ సినీ నటుడు సుమన్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. గౌడ విద్యార్థులు, కల్లుగీత కార్మికులు అభ్యున్నతి కోసం చివరి శ్వాస వరకు కోసూరు గోవిందయ్య చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సేవా సమితి గౌరవ అధ్యక్షుడు కోసూరు రాజశేఖర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు తోట ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యం గౌడ్, రామకృష్ణయ్య, ఖాసన్న చిన్న గోవిందు పాల్గొన్నారు.

ఆదరణ కేంద్రంకి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - బిట్రగుంట: బోగోలు మండలం నాగులవరం వాస్తవ్యులు కాంద్ర గంగినాయుడు కుమారుడు కాంద్ర సతీష్ ఆదరణ కేంద్రం కి, రూ15వేల రూపాయల విలువ చేసే నిత్యావసర వస్తువులు కావలి ఎక్సైజ్ పీఐ శ్రీనివాసులు చేతుల మీదుగా వితరణ గా ఇచ్చారు. ఈ సందర్భంగా పీఐ శ్రీనివాసు లు మాట్లాడుతూ సతీష్ నాయుడు ఇలాంటి అనాథలను గుర్తించి వారికి సహాయం అందజేయటం ప్రశంసనీ యమన్నారు. రెండు సంవత్సరాల కాలంగా ఇచ్చిన హామీ ప్రకారం క్రమం తప్పకుండా అందజేయడం సామాన్యమైన విసయం కాదని సతీష్ నాయుడు లాంటి వారు సమాజానికి అవసరం అన్నారు. ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కె సింహాద్రి రావు మాట్లాడుతూ సతీష్ అందిస్తున్న సహాయం ప్రశంసనీయమని, సతీష్ ప్రతినెలా 1వ తేదీ మేము అడుగకుండానే సహాయం చేసే వ్యక్తి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన జాగృతి వేదిక ప్రధాన కార్యదర్శి బాపట్ల వెంకటపతి, అంబేద్కర్ ఇండియా మిషన్ బోగోలు మండల కన్వీనర్ కాకి తిరుపతయ్య,పీట్ల ప్రత్యూష్ పాల్గొన్నారు.

ఎంపీ ఆదాలకు అపూర్వ స్వాగతం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి గురువారం సాయంత్రం 32 డివిజన్ లోని వెంగళరావునగర్లో ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. వైసిపి ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులుగా చంద్రశేఖర్ రెడ్డి, శ్యాం ప్రసాద్ రెడ్డి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. వారికి మద్దతుగా వెంగళరావునగర్‌కు వచ్చిన ఎంపీ ఆదాలకు స్థానికుల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారంలో కార్పొరేటర్ అవినాష్‌కు పూర్తిస్థాయిలో సహకరిస్తానని స్థానికులకు తెలిపారు. కార్పొరేటర్ అవినాష్ సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ స్వర్ణ వెంకయ్య, మేఘనాథ్ సింగ్, హరిబాబు యాదవ్, విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి హాజరయ్యారు. ఇంటింటి ప్రచారంలో స్థానికులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

నేడు మాలకొండలో బహిరంగ వేలం

విశాలాంధ్ర - వలేటివారిపాలెం : ఏప్రిల్ 1, 2023 నుండి మార్చి 31, 2024 వరకు మాలకొండలోని శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో భక్తులు సమర్పించే తలనీలాల వసూలు కొరకు శుక్రవారం నాల్గవ పర్యాయం సీల్డ్ టెండర్, బహిరంగ వేలం మాలకొండ పై డిపార్ట్మెంట్ అధికారుల సమక్షంలో ఉదయం 11 గంటలకు జరుగునని ఆలయ కార్యనిర్వాహనాధికారి కే.బి. శ్రీనివాసరావు గురువారం తెలిపారు. హెచ్చు పాట తెగిన వెంటనే పాట మొత్తంలో సగ భాగం చెల్లించాలని, మిగిలిన సగ భాగం దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆమోదం పొందిన తరువాత చెల్లించవలెనని తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొను ప్రతి పాటదారు పాటకు ముందు రూ.25 లక్షలు ధరావత్తు చెల్లించి పాల్గొనాలని తెలిపారు. గత సంవత్సరం తలనీలాల పాట రూ.1, 90, 89, 999 అని తెలిపారు.

ఎన్నికల సామాగ్రిని అన్ని డివిజనులకు పంపిణీ : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రిని సేకరించి డివిజనులకు పంపిణీ చేశామని జిల్లా ఎన్నికల అధికారి కెవిఎస్ చక్రధర్ బాబు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి తెలిపారు. గురువారం మధ్యాహ్నం రాష్ట్ర సచివాలయం వెలగపూడి నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి(సి.ఈ. ఓ) ముఖేష్ కుమార్ మీనా పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఎన్నికల ఏర్పాట్లపై సంబంధిత జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షిం చారు. ఈ సందర్భంగా ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలని సమయం ఎక్కువ లేనందున అందుకోసం కావలసిన పేపర్ సీల్లు, స్కెచ్ పెన్నులు, ఇండేలిబుల్ సిరా సీసాలు తదితర ఎన్నికల పోలింగ్ సామాగ్రిని, ప్యాకింగ్ సామాగ్రిని వెంటనే సమకూర్చుకోవాలన్నారు. అవసరమైన మేరకు బ్యాలెట్ పెట్టాలను సిద్ధం చేసుకోవాలని, పోలింగ్ సామాగ్రి పంపిణీ, స్వీకరణ కోసం అవసరమైన కేంద్రాలను ఏర్పాటుచేయాలన్నారు. బ్యాలెట్ పెట్టెలు, బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. పోలింగ్ సిబ్బందిని, సామాగ్రిని తరలించేందుకు అన్ని రవాణా ఏర్పాట్లు చేయాలన్నారుఅన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటర్ స్లిప్పులను పూర్తిగా పంపిణీ చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్కు 48 గంటల ముందు మద్యం విక్రయాలు జరగకుండా గట్టి నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. బ్యాలెట్ పత్రాలు అవసరం మేరకు సరైన స్థితిలో ఉన్నాయా లేదా కొరత ఉన్నాయా లేదా ముందుగా పరిశీలించి లెక్క ప్రకారం సరిచూసుకోవాలన్నారు. పోలింగ్ పిఓలు ఏపీవోలు, వెబ్ కాస్టింగ్ సిబ్బందికి పోలింగ్ నిర్వహణపై శిక్షణా తరగతులు పూర్తి చేయాలన్నారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి అయిన కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయం నుండి పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన ప్యాకింగ్, పంపిణీ సామాగ్రి పూర్తిగా సేకరించామన్నారు.భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రకారం బ్యాలెట్ పెట్టెలకు నంబర్లు వేసి డివిజన్లకు పంపిణీ చేశామన్నారు. పోలింగ్ నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ పత్రాలు అందాయని వాటిని పోలింగ్ కేంద్రాల వారీగా వేరుపరచి 4 డివిజన్లకు పంపించామన్నారు.డివిజన్ స్థాయిల్లో ఇంటర్మీడియట్ స్ట్రాంగ్ గదులను ఏర్పాటు చేసి అందులో బ్యాలెట్ పెట్టెలు బ్యాలెట్ పత్రాలు భద్రపరిచామన్నారు.జిల్లాలోని నాలుగు డివిజనల్ కేంద్రాలలో డివిజనల్ అధికారుల పర్యవేక్షణలో పోలింగ్ సామాగ్రి పంపిణీకి, తదుపరి స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశా మన్నారు.పోలింగ్ నిర్వహణకు నియమించబడిన పిఓలు, ఏపీవోలు, సూక్ష్మ పరిశీలకులు, వెబ్ కాస్టింగ్ ఇంజనీరింగ్ విద్యార్థులకు శిక్షణ తరగతులు పూర్తి చేసామన్నారు.పోలింగ్ సామాగ్రి, సిబ్బందిని తరలించేందుకు వీలుగా 24 బస్సులను, 4 డీజిటి వాహనాలను సిద్ధం చేశామన్నారు.జిల్లాలోని 169 పోలింగ్ కేంద్రాల్లోనూపోలింగ్ నిర్వహణకు అవసరమైన వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.ఓటర్ స్లిప్పులు పంపిణీ కార్యక్రమం పూర్తి చేశామని అందుకు సంబంధించిన నివేదిక సాయంత్రం అందజేస్తామన్నారు.పోలింగ్ కు 48 గంటల ముందు అనగా 11వ తేదీ సాయంత్రం నాలుగు గంటల నుండి 13వ తేదీ

సాయంత్రం నాలుగు గంటల వరకు మద్యం విక్రయాలు నిలుపుదల చేస్తూ డ్రైడేగా పాటించాలని ప్రకటన జారీ చేస్తామన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు అయ్యేలా చూస్తామన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుంచి సంయుక్త కలెక్టర్ రోనంకి కూర్మనాద్, ఏఆర్ఓ- డీఆర్వో వెంకట నారాయణమ్మ, కందుకూరు సబ్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక, నెల్లూరు, కావలి, ఆత్మకూరు ఆర్డీవోలు ఏ మలోల, శీనా నాయక్ కరుణకుమారి, నోడల్ అధికారి ప్రేమ్ కుమార్ తదితర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

నేత్రానందంగా శ్రీరంగనాథుని రథోత్సవం

- జనసంద్రంగా మాడవీధులు - హాజరైన ప్రముఖులు



విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: నగరంలోని శ్రీ రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రథోత్సవ కార్యక్రమం నేత్రానందంగా సాగింది. ఆలయ ప్రధాన మాడవీధులు భక్తులతో జనసంద్రంగా మారాయి. రథోత్సవము (తిరుతేరు), శ్రీ స్వామి అమ్మవార్లకు అలంకరణలను భక్తులు కనులారా వీక్షించి మొక్కలు తీర్చుకున్నారు. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా వేలాది మంది భక్తులు రథోత్సవ కార్యక్రమానికి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయ కులపేట దేవస్థానం వద్ద నుంచి ప్రారంభమైన రథోత్సవం రంగనా యకుల పేట రైల్వే గేటు వరకు సాగింది. అనంతరం సంతపేట మూడు కాళ్ల మండపం తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో ముందుకు సాగింది. మాడవీధులలో భక్తులు టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తో పాటు పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.

రంగనాథుడి బ్రహ్మోత్సవాలలో రెడ్ క్రాస్ సేవలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి రథోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ చైర్మన్ ఆదేశాల మేరకు మేనేజింగ్ కమిటీ సభ్యుడు దాసరి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఉచిత వైద్య శిబిరం ను అంబులెన్సు సేవలను ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరం ద్వారా అనేక మంది భక్తులకు ఉచితంగా రెడ్ క్రాస్ వైద్యుడు వి. రమణయ్య సలహాలను మందులను ఇచ్చారు. అక్కడకి వచ్చిన భక్తులకు కూరగాయల మార్కెట్ వద్ద రెడ్ క్రాస్ జనరిక్ మెడికల్ షాప్ నందు అతి తక్కువ ధరకు మందులను అందిస్తామని అవసరమైన వారు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి రాజేంద్ర ప్రసాద్, రెడ్ క్రాస్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ మెంబెర్, ఏవో సి.హెచ్ చంద్రశేఖర్, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొని భక్తులకు సేవలను అందించారు.

ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా

కళాశాలల్లో సమావేశాలు ఎలా నిర్వహిస్తారు?

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: ఇంటర్ బోర్డు నిబంధనలకు వ్యతిరేకంగా కళాశాలలు, ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ చేసిన రావుస్ కళాశాలపై విచారణ చర్యలు తీసుకోవాలని కోరుతూ ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ జాయింట్ కలెక్టర్‌ను కోరింది. బోర్డు నిబంధ నలకు వ్యతి రేకంగా అనుమతులు లేకుండా ఇంటర్ కళాశాలలు నిర్వహిస్తున్న రావుస్ కాలేజీలోనే ఇంటర్మీడియట్ పరీక్షల సమీక్ష సమావేశం జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ప్రభుత్వ కళాశాలలో ఎందుకు నిర్వహించారు? చర్యలు తీసుకోవాల్సిన రావుస్ ఇంటర్మీడియట్ కాలేజీ లోనే 2022-23 వ సంవత్సరం ఇంటర్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ సమావేశం జరపాల్సిన అవసరంపై విచారణ జరపాలని కోరుతున్నామన్నారు. తమ ఫిర్యాదులకు విచారణ,చర్యలు లేవన్నారు. నెల్లూరు నగరంలోని చాకలి వీధి డిగ్రీ కళాశాలలోనే, బోర్డు నిబంధనలకు నియమాలకు విరుద్ధంగా జూనియర్ కళాశాల ఏర్పాటు పై చర్యలు తీసుకోలేదన్నారు. లక్ష్మీపురం స్టోన్ హౌస్ పేట లో అనుమతులు లేకుండా రావుస్ ఇంటర్ కళాశాల ఏర్పాటు చేసిన చర్యలు లేవన్నారు. వెంకటాచలం మండల కేంద్రంలో జూనియర్ కళాశాలకు ఏర్పాటు చేస్తామని బోర్డు అనుమతులు తీసుకొని గత పదిహేనేళ్లుగా ఆ ప్రాంతంలో ఆ డోర్ నెంబర్ పై కాకుండా నగరంలోని చాకలి వీధిలోని రావుస్ డిగ్రీ కళాశాలలోని రావుస్ (మెయిన్ బ్రాంచ్)ఇంటర్ కళాశాలలోనే నిర్వహిస్తున్న చర్యలు లేవన్నారు. పైగా2022-23 విద్యా సంవత్సరం ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు వెంకటాచలం మండలం కేంద్రంలోని రావుస్ బీఈడీ, డిఈడి కళాశాలలో నిర్వహిస్తున్నారని ఆధారాలతో తెలిపినా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ గౌరవాధ్యక్షులు మలి రెడ్డి కోటారెడ్డి, అధ్యక్షులు శిఖరం నరహరి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

పొగాకు వేలం కేంద్రంలో పొగాకు కొనుగోళ్లు

విశాలాంధ్ర- మర్రిపాడు: మర్రిపాడు మండలం డిసిపల్లి పొగాకు వేలం కేంద్రంలో పొగాకు కొనుగోళ్లను గురువారం వేలం నిర్వహణ అధికారి రాజశేఖర్ ప్రారంభించారు. తొలి రోజు రైతులు వేలం కేంద్రానికి 18 పొగాకు బెళ్లను తీసుకురాగా గరిష్ట,కనిష్ట ధరలు 200 గా నమోదయ్యాయి. ఈ వేలంలో మొత్తం ఐదు కంపెనీలు పాల్గొన్నట్లు వేలం నిర్వహణ అధికారి తెలిపారు. మొదటి రోజు పొగ ధరలు ఆశ జనకంగా లేవని రైతు సంఘం నాయకులు మూలి వెంగయ్య అన్నారు. ఈ సంవత్సరం పెట్టుబడులు ఎక్కువ అయ్యాయని కనీసం 250 రూపా యలు ఇస్తే కానీ రైతులకు గిట్టుబాటు కాదన్నారు.ఈ వేలం లో బోర్డు అధికారులు, పలు గ్రామాల పొగాకు రైతులు పాల్గొన్నారు.

జలదంకి తహశీల్దారు కార్యాలయంలో ట్రైనీ కలెక్టర్

విశాలాంధ్ర-జలదంకి: జలదంకి తహశీల్దారు కార్యాలయానికి ట్రైనీ కలెక్టర్ విద్యాదరి గురువారం విచ్చేశారు. జలదంకి తహశీల్దారు పద్మావతి, వీఆర్వోల వద్ద ఉన్న ఫైళ్లను పరిశీలించారు. చుక్కల భూములు, పలు అంశాలను గురించి తహశీల్దారు విఆర్వోలతో ఆమె మాట్లాడారు.

పేర్నేటి శ్యామ్ ప్రసాద్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలి

-కొలనుకుదురు గ్రామంలో వైసీపీ ప్రచారం

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండల పరిధిలో ని కొలను కుదురు గ్రామంలో ఎమ్మెల్సీ ఎలక్షన్ సందర్భంగా వైసీపీ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదేశాలతో ఈ నెల 13న జరిగే ప్రకాశం - నెల్లూరు- చిత్తూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసీపీ పట్టభద్రుల ఓటర్లను ఇంటింటికి వెళ్లి కలసి వైసిపి అభ్యర్థి పేర్నేటి శ్యాంప్రసాద్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజ వర్గంలో ఎమ్మెల్యే , మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించి ఓటర్లు ఆలోచించి ఓటు వేయాలని అభ్యర్థిం చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కసిరెడ్డి ధనుంజ య్య రెడ్డి, , కోడూరు విజిల్ రెడ్డి, కసిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఎల్లంటి మదురెడ్డి, పోతిరెడ్డి మనోహర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ తూపిలి రమణయ్య, వైసీపీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించండి

అభ్యర్థి ధనుంజయ శివయోగి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ టీచర్స్, పట్టభద్రుల ఎన్నికలలో తనను, పూసల రవిలను ఓటర్లు గెలిపించాలని అభ్యర్థి ధనుంజయ శివయోగి అభ్యర్థించారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలుత ఆంధ్ర ప్రదేశ్ బీసీ చైతన్య సమితి అభ్యర్థులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శివయోగి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగ సమస్య అధికంగా ఉందని, ఉపాధ్యాయులు, ఉద్యోగస్తులు సమస్య లతో శతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య లను పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు గడుస్తున్నప్పటికీ సమస్యలు తీవ్ర వేశాయని ఎద్దేవా చేశారు. జరగనున్న ఎన్నికల్లో మూడు జిల్లాల ఓటర్లు తమను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సమితి రాష్ట్ర అధ్యక్షు లు రమణ, బి.సుధాకర్, బి. సుబ్రహ్మణ్యం తదితరులు పా ల్గొన్నారు.

టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి: టిడిపి

విశాలాంధ్ర- ఉదయగిరి : టిడిపి బలపరిచిన తూర్పు రా య ల సీమ పట్టభద్రుల అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ ను గెలిపించాలని రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చెంచాల బాబు యాదవ్ పిలుపు నిచ్చారు. గురువారం కర్ణాటక రాష్ట్రం బెంగళూరు లోని మాతల్లి వైట్ ఫీల్డ్ పరిసర ప్రాంతంలో నివాసం ఉంటున్న ఉదయగిరి ప్రాంత వాసులను కలిసి టిడిపి బలపరిచిన కంచర్ల శ్రీకాంత్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విన్నవించారు. ఈనెల 13న ఎన్నికలు జరుగుతాయి అన్నారు. బెంగళూ రు నుంచి పట్టభద్రుల ఓటర్లు తరలివచ్చి ఓటు హక్కు వినియో గించుకోవాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో కొనసాగుతున్న రాక్షత పాలనను తమ ఓటు హక్కుతో తరిమికొట్టాలని అన్నారు.

వైసీపీ అభ్యర్థులను గెలిపించాలి: జడ్‌పిటిసి

విశాలాంధ్ర- కలువాయి: ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బల పరచిన తూర్పు రాయ లసీమ ఉపాధ్యా యులు, పట్టభద్రుల నియోజక వర్గ ఎమ్మెల్సీ అభ్యర్థు లు అయిన పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి తరపున వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కలువాయి మండల జెడ్పీటీసీ బులగాకుల అనిల్ కుమార్ రెడ్డి, కలువాయి మండల మాజీ ఉపాధ్యక్షు లు, వైసీపీ మండల కన్వీనర్ మాకిరెడ్డి వెంకటకృష్ణ రెడ్డి, కలువాయి మండలంలో ఈరోజు ప్రతి ఊరికి ప్రతి ఇంటికి ప్రతి ఒక్కరి దగ్గరకు వెళ్లి ఈ నెల 13 తేదీ జరగనున్న ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎన్నికల్లో అభ్యర్థులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు.

పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

విశాలాంధ్ర-మనుబోలు: మనుబో లు మండలంలోని అక్కం పేట హైస్కూ ల్లో గురు వారం పదో తరగతి విద్యార్థులకు మాజీ సర్పంచ్ కిరణ్ కుమార్ రెడ్డి తన సొంత నిధులతో అల్పాహారం అందజేశారు. పదో తరగతి విద్యార్థు లకు ఎక్కువ సమయం చదవాల్సి ఉండడంతో ఆకలి వేయకుండా ఉండేందుకు జనవరి 23 నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ ఉపాధ్యాయులు శ్రీహరి, ఫ్రాన్సిస్, వైసీపీ నాయకులు షబ్బీర్ ,విద్యా కమిటీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి ఉన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి ఎల్సి రమణారెడ్డిని గెలిపించాలని ప్రచారం

విశాలాంధ్ర- ఉదయగిరి: తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలలో పోటీచేస్తున్న తన తండ్రి ఏల్సి రమణా రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తనయుడు అన్వేష్ రెడ్డి కోరారు. గురువారం ఆయన ఉదయగిరి మండలంలో ఏపీటీఎఫ్, బిటీఏ, సిపియస్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎండి ఖాజా, ఓంకారం శ్రీనివాస రాజు,ఓబులేసు. జ్యోతి శ్రీనివాసులు, రామకృష్ణ రెడ్డితో కలిసి ఉన్నత పాఠశాలల్లో ప్రచారం చేశారు. తన తండ్రి తొమ్మిదేళ్ళ ఉద్యోగం త్యాగం చేసి ఉపాధ్యాయులకు సేవ చేయాలనే సత్సంకల్పం తో ఎన్నికల నిలిచారని తెలిపారు.

సచివాలయ కార్యదర్శులు పన్నుల వసూళ్ల లక్ష్యాలు పూర్తి చేయాలి: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నగర పాలక సంస్థ పరిధిలోని వార్డు సచివాలయ కార్యదర్శులు తమకు నిర్దేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను సూచించిన గడువులోపు పూర్తి చేయాలని కమిషనర్ హరిత ఆదేశించారు. స్థానిక ఎసి నగర్ 10, 11, 14 వార్డుల సచివాలయాలను కమిషనర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయాలలోని వివిధ రికార్డులను పరిశీలించారు. ఆస్థి పన్ను, కుళాయి, డ్రైనేజ్ పన్నుల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు ఈనెల 24 వ తేదీ లోపు వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం లో భాగంగా ప్రతీ ఇంటినుంచి ప్రణాళికాబద్ధంగా చెత్తను సేకరించాలని, యూజర్ చార్జీల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వివిధ యాడ్ ఏజెన్సీల ప్రకటన పన్నుల బకాయిలను ప్రణాళికాబద్ధంగా వసూలు చేసి కార్పొరేషన్ ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేయాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. వాణిజ్య ప్రకటనల ప్రదర్శనలకు నగర పాలక సంస్థ సూచించిన మార్గదర్శకాలను యాడ్ ఏజెన్సీలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు, సిబ్బంది పర్యవేక్షించాలని సూచించారు. భారీ హోర్డింగ్స్ ఏర్పాటులో నాణ్యతా ప్రమాణాలను యాడ్ ఏజెన్సీలు ఖచ్చితంగా పాటించేలా జాగ్రత్తలు వహిస్తూ, ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రకటనలు ఏర్పాటు చేసు కునేలా అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు. జగనన్న భూ హక్కు పథకం లో భాగంగా రీ సర్వే పనులను కార్యదర్శులు పరస్పర సమన్వయం చేసుకుని ఈనెల 11 వ తేదీలోపు పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు. సచివాలయం పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచిం చారు. సచివాలయ కార్యదర్శులు తప్పని సరిగా ప్రభుత్వం సూచించిన డ్రెస్ కోడ్ యూనిఫామ్ ధరించాలని కమిషనర్ ఆదేశించారు. సచివాలయాల వారీగా వెంటనే పెంపుడు కుక్కలు, వీధి కుక్కల గణాంకాలను సేకరించి నివేదికలను నగర పాలక సంస్థకు అందించాలని, వీధి కుక్కల నియంత్రణకై పటిష్ట చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు.ఈ కార్యక్రమంలో రీ సర్వే డి.టి అబ్దుల్, ఆర్.ఐ కృష్ణంరాజు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

టింబర్ ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రంగనాథుని రథోత్సవం సందర్భంగా జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన వారికి సంతపేట టింబర్ ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిఐటియు నగర అధ్యక్ష, కార్యదర్శులు ఏ శ్రీనివాసులు, జి నాగేశ్వరరావు మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు భోజనానికి ఇబ్బందులు పడకూడదనే ఆలోచనతో టింబర్ ముఠా కార్మికులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కోవిడ్ కష్టకాలంలోనూ సిఐటియు ఆధ్వర్యంలో నగరంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ముఠా కార్మికు లందరూ కలసి 700 మందికి అన్నదానం చేసిన టింబర్ ముఠా వర్కర్స్ యూనియన్ కార్మికులకు పేరుపేరునా వారు అభినందనలు తెలియజేశారు. ప్రజలకు సేవ చేయడంలోను, ప్రజా సమస్యలపై జరిగే పోరాటాల్లో పాల్గొనడం లోనూ సిఐటియు అగ్రభాగాన నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాపారుల సంఘం నాయకులు, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కె రవి, యన్ వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు ఈశ్వర య్య, అంజి, ఆంజనేయులు, చంద్రయ్య, శివ, లక్ష్మీనారాయణ, కృష్ణపాల్గొన్నారు.

పొగాకు బోర్డు సమీపంలో రోడ్డు ప్రమాదం..

విశాలాంధ్ర-మర్రిపాడు: నెల్లూరు ముంబై జాతీయ రహదారి డీసీపల్లి పొగాకు బోర్డు సమీపంలో రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. ఎదురుకొస్తున్న రెండు బైకులు ఢీకొని ఇద్దరికి గాయాలు అయ్యాయి. ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా ,చికిత్స నిమిత్తం హస్పిటల్ కి తరలించారు. బద్వేల్ వైపు నుంచి నెల్లూరు వెళ్తున్న బైక్ పొంగూరు నుంచి డిసిపిల్లి పొగాకు బోర్డుకి వస్తున్న రైతు బైక్ ను వేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పొత్తుల బాబు పసలేని ఆరోపణలు

- చంద్రబాబుకు మతిభ్రమించింది
- వైసీపీ రీజనల్ కో-ఆర్డినేటర్, ఎమ్మెల్యే బాలినేని ధ్వజం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నలభై సంవత్సరాలు ఇండస్ట్రీ అని చెప్పుకొనే చంద్రబాబు పొత్తు లేనిదే ఒంటరిగా ఎన్నికలకు రాలేడని, అటువంటి పొత్తుల బాబును నేడు ప్రజలు నమ్మటం లేదని పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజం ఎత్తారు. గురువారం బాలినేని పాత్రికేయులతో మాట్లాడుతూ జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోతాడని తెలిసి దొంగ ఓట్ల డ్రామా తెర మీదకు తెచ్చాడని ఎద్దేవా చేశారు. ఓటర్ల నమోదు సమయంలో ఎన్నికల కమిషన్ అర్హత లేని ఓటర్లను తొలగించారని, పారదర్శకంగా పనిచేశారని పేర్కొన్నారు. 14 సంత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఓటర్ల నమోదు, తొలగింపుల సమయంలో మౌనంగా ఉండి నేడు దొంగ ఓట్లు అని అని పసలేని ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. నేడు చంద్రబాబు కుయుక్తులు ప్రజలు నమ్మటం లేదన్నారు. ఒంటరిగా పోటీచేసే ధైర్యం బాబుకు లేదని ధ్వజమెత్తారు. బాబు విషపు ప్రచారాన్ని తమ పార్టీ ఎమ్మెల్యే లు, నాయకులు తిప్పికొడుతున్నారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి విజన్ పట్టభద్రులు, ఉపాధ్యాయులు అర్థం చేసుకున్నారని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన సమ్మిట్ విజయవంతం కావడంతో చంద్రబాబు మతిభ్రమించి ఏదేదో మాట్లాడు తున్నాడని,అతని పిచ్చి ప్రేలాపనలు ఓటర్లు నమ్మేస్థితి లో లేరన్నారు.జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వై సి పి బలపరిచిన అభ్యర్థులు శ్యాంప్రసాదరెడ్డి, చంద్రశేఖరరెడ్డి విజయఢంకా మోగిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

నెలాఖరు లోపు బకాయిలు తీరుస్తాం

ఈ నెలాఖరు లోపు. ఉద్యోగులకు పెండింగ్ ఉన్న బకాయిలు ప్రభుత్వం తీరుస్తుందని, ముఖ్యమంత్రి గారు చర్యలు చేపట్టారని బాలినేని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యా యు లకు ముఖ్యమంత్రి ఏ రోజు వ్యతిరేకం కాదని, వారి సమస్యలను చిత్తశుద్ధి తో తీర్చాలనే ఉన్నారని ఆర్థిక ఇబ్బందులవలన కొంత జాప్యం అయిందన్నారు. పచ్చపత్రికల విషపు రాతలు ప్రజలు, ఉద్యోగులు సంపూర్ణంగా అర్థంచేసుకున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మహిళా పక్షపాతి అని ఎమ్మెల్యే బాలినేని అన్నారు. నేడు ఎన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రి మహిళలకు పెద్ద పీట వేశారన్నారు. నామినేటడ్ పదవుల విషయం లో కానీ,ఇతర పదవుల విషయం లో కానీ మహిళలకు అధిక ప్రాదాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. ఇటీవల ఒంగోలు చెందిన మహిళా నాయకురాలు బడుగు ఇందిరా ను ముఖ్యమంత్రి పార్టీ మహిళా విభాగం సమన్వయ కర్త గా నియ మించారు.ఆమెను ఎమ్మెల్యే బాలినేని అభినందించారు. పార్టీ మహిళవిభాగం మరింత బలోపేతం చేసి, ముఖ్యమంత్రి మహిళలకు అందిస్తున్న సహకారాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని ఆమెకు సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తూర్పు రాయలసీమ పట్టభద్రుల వైసీపీ అభ్యర్థి పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి చంద్రశేఖర్ రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

यूनियन बैंक Union Bank of India

చిక్కడపల్లి బ్రాంచ్
ఇం.నెం.1-1-230/11-2, చిక్కడపల్లి మెయిన్ రోడ్, చిక్కడపల్లి, హైదరాబాద్- 500020.

SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

దిగువ వారికి : శ్రీ చిట్టూరి మల్లిఖార్జున వర్మ తండ్రి సి.యు. లక్ష్మణ కుమార్, ఫ్లాట్ నెం. 304, లోటస్ బ్లాక్, కృష్ణ కుంజ్ గార్డెన్స్, కుత్బుల్లాపూర్, హైదరాబాద్- 500055, మెస్సర్స్ హార్షిత బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్లు : చిట్టూరి మల్లిఖార్జున వర్మ, శ్రీ సి.యు. లక్ష్మణ కుమార్, ఫ్లాట్ నెం.480, 1వ అంతస్తు, సర్వే నెం.241, 242 & 247, సుభాష్ నగర్, కుత్బుల్లాపూర్, హైదరాబాద్- 500055, శ్రీమతి కుడిపి ఉమా మహేశ్వరి భర్త చిట్టూరి మల్లిఖార్జున వర్మ, ఫ్లాట్ నెం. 304, లోటస్ బ్లాక్, కృష్ణ కుంజ్ గార్డెన్స్, కుత్బుల్లాపూర్, హైదరాబాద్- 500055, శ్రీ సి.యు. లక్ష్మణ కుమార్, ఫ్లాట్ నెం. 304, లోటస్ బ్లాక్, కృష్ణ కుంజ్ గార్డెన్స్, కుత్బుల్లాపూర్, హైదరాబాద్- 500055.
డియర్ సర్/ మేడం,
విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ క్రింద చర్య ప్రకటన -మీరు మా వద్ద వినియోగించుకున్న క్రెడిట్ సదుపాయాలకు సంబంధించి-NPA గా వర్గీకరించడమైనది.
బకాయి/ వడ్డీ/ వాయిదాలను తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనందున **తేది : 31.01.2019న మీ గృహ రుణ ఖాతా NPA**గా వర్గీకరించడమైనదని మరియు తేది : 31.10.2018న **మీ వ్యాపార రుణ ఖాతా NPA**గా వర్గీకరించడమైనదని మేము మీకు తెలియజేయడమైనది. **రూ.31,60,721.93 (రూపాయలు ముప్పై ఒక్క లక్షల అరవై వేల ఏడు వందల ఇరవై ఒక్కటి మరియు పైసలు తొంభై మూడు మాత్రమే) + వడ్డీ మరియు చార్జీలను** మీ ఖాతా/ఖాతాలలో రావల్సిన బకాయిలుగా చూపించడమైనది.

సదుపాయు స్వభావం	రుణ పరిమితి మొత్తం రూ.	రుణఖాతా నెంబరు	చెల్లించవల్సిన బకాయి మొత్తం
గృహ రుణము	20,00,000	448806650013312	13,44,247.00
వ్యాపార రుణము	18,00,000	448805010042014	18,16,474.93
		పూర్తి మొత్తం రూ.	31,60,721.93

మేము పలుమార్లు డిమాండ్ చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనారు / మీ రుణ బకాయిలను విడిపించుకొనుటలో మీరు విఫలమైనారు.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద, మీచే అమలు చేయబడిన రుణపత్రాలలోని నియమ నిబంధనల ప్రకారం **రూ.31,60,721.93 (రూపాయలు ముప్పై ఒక్క లక్షల అరవై వేల ఏడు వందల ఇరవై ఒక్కటి మరియు పైసలు తొంభై మూడు మాత్రమే)** + ముగించేంతవరకు చార్జ్ చేయని వడ్డీ& + ఇతర చార్జీలు మరియు వడ్డీతో పాటు మీ పూర్తి రుణ బకాయిని ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవల్సిందిగా మిమ్మల్ని కోరడమైనది. కావున విఫలమైనచో సదరు ఆర్డినెన్స్ క్రింద ఇవ్వబడిన హక్కులలో ఏదేని లేదా అన్ని హక్కులను వినియోగించుకోవడం ద్వారా బ్యాంక్ పేరున మీచే కల్పించబడిన దిగువ సెక్యూరిటీలను స్వాధీనం చేసుకొనుటకు మేము ముందుకు సాగెదము.
సెక్యూర్డ్ ఆస్తుల వివరణ: శ్రీ చిట్టూరి మల్లిఖార్జున వర్మ తండ్రి సి.యు.లక్ష్మణ కుమార్ పేరున ఉండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నెల్లూరు జిల్లా, ఎన్‌జిఓ కాలనీ, భక్తవత్సల నగర్ వద్ద ఉన్న 266.66 చ.గ.లు లేదా 222.969 చ.మీ.ల విస్తీర్ణము గల సి-బ్లాక్‌లోని ప్లాట్ నెం.40లో సర్వే నెం.449, అస్సెస్మెంట్ నెం. 1031044868, నివాస డోర్ నెం. 430 (ప్రస్తుత డోర్ నెం.26-1/418/1) యావదాస్తి.
సరిహద్దులు: ప్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఇల్లు మరియు ప్లాట్ నెం.33లోని స్థలము, దక్షిణం: లే-అవుట్ రోడ్, తూర్పు: ఇల్లు మరియు ప్లాట్ నెం.41లోని స్థలము, పడమర: ఇల్లు మరియు ప్లాట్ నెం.39లోని స్థలము.
1) మీరు 60 రోజులలోగా బకాయిలు తిరిగి చెల్లించుటలో విఫలమైనచో మరియు ఈ ఆర్డినెన్స్ క్రింద అన్ని హక్కులను బ్యాంక్ వినియోగించుకున్నచో మరియు సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం రాబడుల నుండి బకాయిలు సరిపోనిచో మీ నుండి మిగిలిన మొత్తం రాబట్టుకొనుటకు లా/ డెట్ రికవరీ ట్రిబ్యునల్ కోర్టులో మీపై తగిన న్యాయపరమైన చర్యలను తీసుకొనుటకు మేము ముందుకు సాగెదమని గమనించగలరు.
2) సదరు చట్టములోని సెక్షన్ 13(13) ప్రకారం ఈ నోటీసు స్వీకరణపై బ్యాంక్ వారి ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా వ్యాపార సాధారణ సమయంలో తప్ప పై సెక్యూరిటీలతో వ్యవహరించుట లేదా విక్రయించుట నుండి మీరు నిషేధించబడినారు/ నిరోధించబడినారని గమనించమని మిమ్మల్ని కోరడమైనది. ఈ సెక్షన్‌ను ఉల్లంఘించినచో తీవ్ర పరిణామాలకు దారి తీయునని గమనించగలరు.
3) సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి SARFAESI లోని సెక్షన్ 13 ఉప సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా మిమ్ములను కోరడమైనది.

తేదీ: 22.02.2023, ప్రదేశం: హైదరాబాద్
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా